

వి.కోట సరిహద్దు కర్ణాటక రాష్ట్రం కోటిలింగాల క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా రంగురంగుల విద్యుద్దీపాలు, పుష్పాలతో అలంకరించిన 108 అడుగుల మహాశివలింగం. ఈ క్షేత్రంలో ఉదయం నుంచే భక్తజనకోటి పోటెత్తారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన భక్తులు కోటిలింగాల క్షేత్రంలో రాత్రి జాగరణ చేశారు. ప్రభాతవార్త. వి.కోట

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

తిరుమల క్షేత్రంలో హరహరమహాదేవ ..

తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:

నిత్యం గోవిందనామస్మరణలతో మారుమోగే తిరుమలకొండపై బుధవారం ఉదయం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హరహరమహాదేవ శంభో శంకర..... ఓంనమ:శ్శివాయ నామంతో మారుమోగింది. ఆలయ అధికారులు, స్థానిక భక్తులు నుదుటిన విబూది చుక్కలు ధరించి తిరుమల క్షేత్రపాలకుడు గోగర్భం సమీపంలో ఉన్న రుద్రుడికి విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం పారుపత్తేదార్ హిమ్మత్‌గిరి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ పార్థసారధి, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

శివోహం!

మహాశివరాత్రి సందర్భంగా శైవక్షేత్రాలు కిటకిటలా .ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో భక్తులు పోటెత్తారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. సురుపల్లి పల్లికొండేశ్వరస్వామి ఆలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అదేవిధంగా యర్రావారి పాలెం తలకోన సిద్ధేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. పలువురు రాజకీయ ప్రముఖులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. తిరుపతిలోని కపిలేశ్వరస్వామి వారిని మహాశివరాత్రి సందర్భంగా అశేషసంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తిరుచానూరు సమీపంలోని యోగిమల్లవరంలో వెలసిన శివయ్యను పలువురు భక్తులు దర్శించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. నారాయణవనం మండలం కైలాసనాథకోనలో శివనామస్మరణతో మారుమ్రోగింది. జిల్లా నలుమూలల నుంచే కాకుండా తమిళనాడు, తదితర ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు హజరై స్వామివారిని దర్శించుకున్నారు. బంగారు పాళెం మండలం మొగిలీశ్వరస్వామి ఆలయంలో వెలసిన స్వామివారిని పలువురు భక్తులు దర్శించుకున్నారు.

శ్రీకాళహస్తీశ్వరుని ఆలయంలో భక్తులు కిటకిట

రాత్రి బంగారు నందివాహనంపై శివయ్య
బంగారు సింహవాహనంపై దేవేరి



(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)

శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహిస్తున్న మహాశిరాత్రి బ్రహో మ్తత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి కన్నులపండువగా నంది వాహనంపై కైలసనాధుడు దర్శనమిచ్చారు. అమ్మవారు సింహవాహనంపై భక్తజనకోటికి దర్శనమిచ్చారు. వైష్ణవాలయాల్లో గురుడసేవకు ఎంతటి ప్రాముఖ్యత ఉందో శ్రీకాళహస్తీశ్వరుడుకి మహశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో నందిసేవకు అంతే ప్రాముఖ్యత ఉంది. అర్ధరాత్రి దాటిన తర్వాత స్వామిఅమ్మవార్ల లాకర్లో ఏడు వారాల నగలతో చక్కగా అలంకరించి నగరోత్సవానికి తీసుకువచ్చారు. స్వామిఅమ్మవార్లను అలయంలో ముస్తాబు చేసి బొయిలు మోసుకుంటూ ఉత్తర గోపురం నుంచి పట్టణానికి తీసుకవచ్చారు. దేవాంగుల మండపంలో స్వామిఅమ్మవార్లను దించి బంగారు నంది వాహనంపై స్వామివారిని, బంగారు సింహవాహనంపైఅమ్మవారిని ప్రతిష్టించారు. సాధారణంగా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పదిరోజుల వాహనాలకు ఎంతో ప్రాశ్యస్తం ఉంది. మొదటి రాత్రి దేవరాత్రి రెండవ రాత్రి భూత రాత్రి మూడవరాత్రి గంధర్వ రాత్రి నాల్గవ రాత్రినాగరాత్రి ఐదవరాత్రిని శివరాత్రి అంటారు. సాగర మదనంలో ఉద్భవించిన హాలహాలాన్ని తాకిన పరమేశ్వరుడు కన్నురెప్పపాటు విశ్రయించటంతో అందోళచెందిన భక్తులు దేవతలు హాలహాలాన్ని సేవించిన భోళాశంకరుడు మేల్కొన్నగా భక్తులు అనందోత్సాహాలతో అయనను నందిపై ఊరేగించారని చెబుతారు. అందుకే శివుడు నీలకంఠుడై మత్యంజుయుడైనా సందర్భ ంగానిర్వహించే ఉత్సవాలను నందిసేవ అంటారు. ఈ సేవకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. రాత్రి 11 గంటలనుంచి వేకువ జాము వరకు స్వామిని నందిపై దర్శించుకోవటం శ్రేయస్సు కరమని అందుకే శివరాత్రి జనజాగరణల్లో నంది సేవకు అత్యంత ప్రాముఖ్యత ఉందంటారు. నందితిలకించటానికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి భక్తులుచతండోపతండాలుగా తరలివచ్చారు. ఉత్సవాలతో పాటు పంచవాయిద్యాలు ఎంతోగానో భక్తులను అకట్టుకున్నాయి. బుధవారం రాత్రి 12 గంటలకు పైగా ఉత్సహంగా నందిసేవ ప్రారంభమై ంది.

భక్తుల సందడి..

నంది సేవకు గతంలో ఎన్నడూ హాజరు కానంత మంది భక్తులు హాజరయ్యారు. ఎటు చూసినా భక్త జనులే దర్శనమిచ్చారు. ఏ వీధిలో చూసినా భక్తులు కనబడ్డారు. గత ఏడాదితో పోల్చుకుంటే రెట్టింపు జనాభా హాజరయ్యారు. అయితే ఉదయం నుంచి ఆలయంలో చోటు చేసుకున్న సంఘటనలతో నాయకులు ముందుజాగ్రత్తగా తాము కూడా హాజరయ్యారు.. ఉత్సవాన్ని మొదట దేవస్థానం హారతితో ప్రారంభించారు. కాగా భక్తులు ఆనందపరవసులై తమ ఇష్ట దైవం కైలాసనాధుని దర్శించుకున్నారు. ఉత్సవం పట్టణంలోని నాలుగుమాడా వీధుల్లో భారీ ఎత్తున బాణ సంచా కాలుస్తూ శోభాయమానంగా సాగింది. ముందు ఒంగోలు నుంచి వచ్చిన రెండు నందులుప్రత్యేకాకర్షణగా మారాయి. బొమ్మ ఏనుగులు ఎంతో ఆకర్షణీయంగా మారింది. హైదరాబాదు బ్యాండుమేళాలు, కేరళ పంచవాయిద్యాలు, సంప్రదాయ డోలు సన్నాయిల నాదాలు, కోలాటాలు, వేదపండితుల వేద ఘోషతో ఉత్సవం సాగింది. ఉత్సవంతో పాటు శాసనసభ్యుడు మాతృమూర్తి బొజ్జలబృందమ్మ, శాసనసభ్యుడు బొజ్జలసుధీర్‌రెడ్డి, సతీమణి బొజ్జల రిషితారెడ్డి, సేవా కమిటీ సభ్యులు సేవా కమిటి పగ్గాలను రంగినేని చెంచయ్యనాయుడు,
డి. లక్ష్మమ్మ, ఎం. రవి, టి. విజయకుమార్, గోపినాథ్, వి. గుర్రప్పశెట్టి, మునిరాజాయాదవ్, జ్యోతి, నెమళ్ళూరు సుబ్రమణ్యం, జి. కృష్ణవేని, పోలూరు ప్రమీల, ఎన్ సూరి నాయుడు, ఎం. సరస్వతి, కంఠారమేష్, బి. మునిలక్ష్మీ, ఎం. సుబ్రమణ్యం రెడ్డి, కొట్టె సాయి, అనిత, సుమతిలతో పాటు ఆలయ ఇఓ బాపిరెడ్డి, ఆలయాధికారులు, ఉభయదారులు పాల్గొన్నారు. కాగా ఉత్సవంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిఎస్పీ నరసింహమూర్తి, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

ఓం నమఃశివాయ 'ఘోష'తో

మార్మోగిన పల్లికొండేశ్వరాలయం

న నాగలాపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

మండలంలోని సురుటుపల్లిలో శ్రీ సర్వమంగళ సమేత పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం ఒకటవ కాల పూజ ఉభయదారుగా ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు కార్తీకేయ గురుకుల్ ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలుకగా, ఈవో లత ఘనంగా సత్కరించారు. అంతకు ముందు ఉదయం 5 గంటలకు యాగశాల పూజ, 10 గంటలకు శ్రీ పార్వతీ, పరమేశ్వరుల ఉత్సవ మూర్తులకు అభిషేకం, సాయంత్రం 4 గంటలకు యాగశాల పూజ, పూర్ణాముతి క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు కార్తీకేయ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా జరిపారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వయంభు వెలసిన శ్రీ వాల్మీకేశ్వర స్వామి, శ్రీ మరగదాంబిగా అమ్మవారికి, శ్రీ దాంపత్య దక్షిణామూర్తికి, శ్రీ పల్లికొండేశ్వర స్వామివార్లకుప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం వృషభ వాహనంపై శ్రీ పరమేశ్వరుని, పల్లకి వాహనంలో శ్రీ పార్వతీదేవిని అధిష్టించి ఊరేగిం కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, నాగలాపురం పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, సెక్రటరీ పార్థిబన్, ఎస్.ఎం.సురేష్, మాజీ ఎంపీపీ మురళి, తెన్నారాసు, రామురెడ్డి, జనసేన లీల ప్రసాద్, మహేష్, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తలకోన సిద్ధేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు

యర్రావారి పాలెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:

తలకోన సిద్ధేశ్వర స్వామి ఆలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉదయం అభిషేక పూజ చేశారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు, ఈవో, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణకుంభస్వాగతం పలికారు. అభిషేక పూజ అనంతరం సిద్ధేశ్వర స్వామిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఈవో, అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ భక్తులకు త్వరితగతిన దర్శనం అయ్యేలా చూడాలని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే తలకోనకు వచ్చే భక్తులు 10 వేల మందికి సరిపడ ఎండ తాపానికి మజ్జిగ, మంచినీరు, అలాగే పులి హోర, పెరుగన్నం పంపిణి చేయడం జరిగింది. ఎమ్మెల్యే భక్తులు పట్ల తీసుకున్న శ్రద్ధకు ప్రజలు, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

శివ నామస్మరణతో మార్మోగిన కైలాసనాథకోన

నారాయణవనం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

మండలంలోని అరణ్యకండ్రిగ పంచాయితీలోని కైలాసనాథకోనలో వెలసిన కామాక్షాంభిగా సమేత కైలాసనాధుని సన్నిధి బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచే కైలాసనాథ కోనకు జిల్లానలుమూలల నుంచే కాకుండా తమిళనాడు రాష్ట్రం నుంచి ఇసుకేస్తే రాలనంత భక్తులు తరలిరావడంతో సందడిగా మారింది.

మహాశివరాత్రివేళ అధికారనందిపై కపిలేశ్వరుడు

తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్త:

కపిలేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన బుధవారం ఆలయ బ్రహ్మోత్సవాలోరాత్రి అధికార నందివాహనంపై సోమస్కంధమూర్తి అధిరోహించి భక్తులను కటాక్షించారు. నంది స్వామివారికి వాహనం. ఆ వాహనంపై మహాశివరాత్రి పర్వదినాన కపిలేశ్వరుడు పురవీదుల్లో భక్తుల నుండి కర్పూర హారతులందుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం వాహనసేవలో కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మవారు భోగితేరును అధిరోహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ స్వామిఅమ్మవార్లకు కర్పూర హారతులిచ్చారు. భోగితేరు ఆలయ పురవీదుల్లో భక్తుల ఓంనమ:శ్శివాయ నామస్మరణలతో కదిలింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ దేవేంద్రబాబు, ఏఈఓ సుబ్బ రాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. కపిలేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని స్వామిఅమ్మవార్లకు గురువారం సాయంత్రం కల్యాణోత్సవం జరిపిస్తారు. సాయంత్రం 6గంటల నుండి 7గంటల మధ్య వేదోక్తంగా కపిలేశ్వరుని కల్యాణోత్సవం మహాశివరాత్రి పర్వదినం మరుసటిరోజు జరిపిస్తారు.

సిఎం పర్యటన ముందస్తు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వ విప్‌లు

చిత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన ముందస్తు ఏర్పాట్లను కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్‌లు పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గంగాధరనెల్లూరు మండలంలో మార్చి 1వ తేదీన జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్‌లు బుధవారం సిఎం పర్యటన ముందస్తు ఏర్పాట్లలో భాగంగా వేగంగా జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సిఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్‌లు అధికారులను ఆదేశించారు. సిఎం పర్యటనలో భాగంగా వివిధ శాఖలు ఏర్పాటు చేస్తున్న స్టాల్స్, ప్రజా వేదిక జరిగే ప్రదేశంలో జరుగుతున్న పనులతో పాటు హెలిప్యాడ్ వద్ద బ్యారికేడింగ్, మిగిలిన ఏర్పాట్లను కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్‌లు పరిశీలించారు. అలాగే సిఎం నారా చంద్రబాబునాయుడు పెన్షన్లు పంపిణీ చేసే లబ్దిదారుల వివరాలను కలెక్టర్ తెలుసుకుని లబ్దిదారులను పక్కాగా ఎంపిక చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, పంచాయతీరాజ్ ఇఇ నాగరాజు, ట్రాన్స్‌కో డిఇ సురేష్, తహసిల్దారు చంద్రశేఖర్, ఎంపిడిఓ హరినాధరెడ్డి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలలో "చక్రస్నానం"

వైభవంగా "స్నపన తిరుమంజనం"



చంద్రగిరి, ఫిబ్రవరి 26 పభాతవార్త:

కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలలో అంతిమఘట్టం చక్రస్నానం వైభవోపేతంగా జరిగింది. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో చివరి రోజున చక్రస్నానంలో ఎంఎల్ఏ పులివర్తి నాని, పులివర్తి సుధారెడ్డి దంపతులు పాల్గొని, పుష్కర స్నానంతో స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వార్లకు, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, దూపదీప నైవేద్యం, ఛత్రఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, గంధంతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం అర్చకులు సుదర్శన చక్రాన్ని పవిత్ర పుష్కరిణీజలాల్లో ముంచి స్నానం చేయించారు. ఆ దివ్యాయుధ స్పర్శ వలన పుష్కరిణి జలానికి మరింత పవిత్రత లభిస్తుంది. అట్టి పుష్కరిణిలో భక్తజనం స్నానమాచరించడం వలన బ్రహ్మోత్సవ యజ్ఞఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. తదుపరి సాయంత్రం 7 గంటల నుండి 8 గంటల మధ్యన ఆలయ ఆవరణలో ధ్వజా అవరోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపి నాథ్, ఆలయ ప్రధాన అర్చకుడు బాలాజీ రంగాచార్యులు, పార్థసారధి, అర్చకులు నారాయణాచార్యులు, సూపరింటెండెంట్లు వలిశెట్టి రమేష్‌బాబు, రాజ్‌కుమార్, పి.మునిబాలకుమార్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో రంజుగా రాజకీయం !

ప్రభాతవార్త-తిరుపతి:

తిరుపతిలో రాజకీయం రంజుగా సాగుతోంది. ఇప్పటికే ఇక్కడ కూటమిపార్టీల్లో భాగంగా జనసేన పార్టీ ఎమ్మెల్యే కొనసాగుతున్నారు. ఆయనకు పూర్తిస్థాయిలో టిడిపి నేతలు, కార్యకర్తలు మద్దతునివ్వడంతోనే గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచారనేది అందరూ తెలిసిన వాస్తవం. మరీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమిలో టిడిపి అత్యధిక ఎమ్మెల్యేస్థానాలు కలిగిఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోబాటు నారాలోకేశ్ కూడా మంత్రిగా ఉన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లానుండి మంత్రి పదవి ఎవరికీ దక్కలేదు. ఈ నేపథ్యంలో తిరుపతిలో ఏళ్ళతరబడి పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు దక్కలేదు. ఎన్నికలకు ముందు ఒప్పందంలో భాగంగా జనసేనపార్టీ ఎమ్మెల్యేని గెలిపించుకుని వస్తేనే పదవులు ఇస్తానని బాబు హామీ ఇచ్చారు. అయితే ఈ నియోజకవర్గంలో తెలుగుతమ్ముళ్ళ మధ్య, నేతల మధ్య అసంతృప్తులు, ఆధిపత్యపోరు వెంటాడుతోంది. గత ఐదేళ్ళలో అధికారం కోల్పోయిన సమయంలో టిడిపి నేతలు కొందరు వైసిపిలో కీలక నేతలతో కలసిపోయారనేది చంద్రబాబుమదిలో ఉంది. తిరుపతిలో టిడిపిలో ఎంతోమంది సీనియర్లు ఉన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సీనియర్లు పక్కకు నెట్టబడ్డారనే ఆవేదన పార్టీనేతల్లో కనిపిస్తోంది. 20,30ఏళ్ళపాటు పార్టీలోనే ఉండి, పార్టీకోసం పనిచేస్తున్న వాళ్ళు చాలామంది ఉన్నారు. తొలినుండి ఇక్కడ వైసిపినేతలతో పోరాటం చేసిన, వారిని వ్యతిరేకించిన వాళ్ళు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పార్టీపరంగా తిరుపతిలో బలోపేతం చేయడంలో తమదైన కీలకపాత్రను పోషించిన ముఖ్యనేతలకు కూడా ఇప్పుడు తగిన గుర్తింపులేకపోయింది. గత ఎన్నికలకు ముందు వేరేపార్టీనుండి వచ్చి చేరి ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్న వారు ఉన్నారంటే టిడిపిలో సీనియర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నిర్మాణ విషయంలో తిరుపతిలో నాయకులకు డబ్బే ప్రదానం కాదని, ప్రజలకు అండగా నిలబడాలంటే ప్రభుత్వం తరపున చేపట్టే కార్యక్రమాలు కూడా చాలా ముఖ్యమని చెబుతున్నారు. తొలినుండి పార్టీకోసం పనిచేస్తూ బలోపేతం చేయడంలో అడుగులు వేస్తున్న ముఖ్యనేతలకు కూడా ప్రభుత్వంలో గుర్తింపు లేదని అసంతృప్తితో ఉన్నారు. ఇదే సమయంలో వైసిపి తరపున 2021లో కార్పొరేటర్లుగా గెలిచిన 47మందిలో 20మంది ఇప్పుడు జనసేనపార్టీలో చేరడంతో టిడిపి నేతలకు మింగుడుపడటంలేదు.

N.B.K.R. INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
(AUTONOMOUS)
Affiliated to JNTUA, Ananthapuramu
Accredited by NAAC with 'A' Grade
Courses Accredited by NBA under Tier-I
VIDYANAGAR - 524413 TIRUPATI - Dist. (A.P.)
www.nbkrist.org Ph: 8985382247, 8085159547
FACULTY RECRUITMENT
EAPCET CODE NBKR
Applications are invited for the posts of Professors, Associate Professors, Assistant Professors in
CSE, AI & DS | M.Tech/Ph.D
ENGLISH, PHYSICS | PG/Ph.D
Detailed resumes along with copies of relevant certificates and passport size photograph should be sent by e-mail on or before 14-03-2025.
Vidyanagar 24-02-2025
e-mail: pce@nbkrist.org
CORRESPONDENT

ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు

పాలనముద్రం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం రాత్రి మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తమిళనాడు రాష్ట్రం అత్తిమంజేరి పేట శివాలయం మండలానికి సమీపంలో వుండటంతో మండలంలోని ప్రజలు అత్యధికులు అక్కడికి వెళ్ళి శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని శివాలయాలకు అత్యధిక భక్తులు రావడంతో శివాలయాలు భక్తులతో నిండిపోయాయి. అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. పలు ఆలయాల వద్ద మహిళలు కోలాటాలు, భజనలు నిర్వహించారు. జాగారం చేయాల్సి వుండటంతో రాత్రి సమయాల్లో గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేపట్టారు.

విద్యార్థులలో సృజనకు గుర్తింపునిస్తాం

పుంగనూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త విద్యార్థులలో వివిధ నైపుణ్యాలను గుర్తించి వారి సృజనకు మద్దతుగా నిలుస్తామని సి ఎస్ రాజారెడ్డి ప్రకటించారు. బుధవారం హిందూ సత్యధర్మ దివ్యజ్ఞానజ్యతి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, సాంస్కృతిక కార్యక్రమాలు, కలలు ఆర్ట్స్ పై, పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెమెంటోస్ అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఎస్ రాజారెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుంచి నైతిక విలువలు సామాజిక జ్ఞానం ఆర్థ విజ్ఞానం ఆంగ్ల పరిజ్ఞానం శరీర జ్ఞానం వంటి ఉత్తమ గుణాలను విద్యార్థుల అలవర్చుకోవాలన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన శ్రీ వివేకానంద స్వామి జన్మదిన 12వ తేదీ ఆదివారం రోజు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు మరిన్ని ప్రశంసా పత్రాలు అందచేస్తామని అధ్యక్షులు వెంకటేష్ తెలియజేశారు. సభ్యులు నాగరాజు మణికంఠ, హేమంత్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తోటపాళ్యం నీవానది దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు

చిత్తూరు రూరల్,, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: చిత్తూరు తోటపాళ్యం నీవానది తీరంలో వెలసిన రేణుకాదేవి, శ్రీ వీరభద్రస్వామి, ఈశ్వర, సుబ్రమణేశ్వరస్వామి, వినాయకస్వామి, నగగ్రహ, నాగాలమ్మ పరివార దేవతలు వున్న దేవాలయంలో బుధవారం శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని బుధవారం తెల్లవారుజాము 6 గంటలకు విఘ్నేశ్వరపూజ, పుణ్యావహచనం, అభిషేకాలు, అర్చన, నవగ్రహపూజ, శివుడికి రుద్రాభిషేకం, హోమము తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ వీరభద్రస్వామి ఆల ధర్మకర్త, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ పి.షణ్ముగం ఆధ్వర్యంలో జరిగాయి. శివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని బుధవారం శ్రీవీరభద్రస్వామి ఆలయానికి మాజీ చిత్తూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాజూరు బాలాజీ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాజూరు బాలాజీతో పాటు మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టర్ తారక్‌రామ్, నగర తెలుగు యువత అధ్యక్షులు యువరాజ్ తదితరులు దైవ దర్శనం చేసుకున్నారు.

శ్రీ చంద్రమోళీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కల్లూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త పులిచెర్ల మండలం కల్లూరు శ్రీ ప్రసన్న గౌరీదేవి సమేత శ్రీ చంద్రమోళీశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం రుద్రాభిషేకం పాలాభిషేకం నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామచందర్రావు వేదమంత్రాలతో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకుని కల్యాణోత్సవాన్ని కనులారా తిలకించారు.

తలకోన సిద్ధేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

యర్రావారి పాలెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి పెద్దిరెడ్డి, తుడా మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి, వైఎస్ఆర్సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి మోహిత్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ఈవో రవీంద్రరాజు, సిబ్బంది స్వాగతం పలికారు. స్థానిక వైసీపీ నేతలు సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ చెంగల్ రెడ్డి, జెడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి, సర్పంచ్‌లు దేవేంద్ర, వైఎస్ఆర్సీపీ నాయకులు హరినాథ రెడ్డి, నిరంజన్ రెడ్డి, హేమంత్ కుమార్(సన్నీ) తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

పుంగనూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని ముక్కంటి ఆలయాలు బుధవారం భక్తులతో కిక్కిరిశాయి. కోనేటి వద్ద శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం అన్న వీధిలోని శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం, బస్టాండ్ వద్ద శ్రీ భోగ నంజుండేశ్వర స్వామి వారి ఆలయంలో రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, ధూప దీప నైవేద్యాలను అర్చకులు సమర్పించారు.

అభిషేక ప్రియా...అభీష్టద మృత్యుంజయా...!

చౌడేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త శివరాత్రి సందర్భంగా మండలంలోని శైవాలయాలన్నీ భక్తులతో కళకళలాడాయి. స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి, పుదిపట్ల పంచలింగాలు, లద్దిగం నీలకంఠేశ్వరస్వామి, చారాల కాశీవిశ్వేస్వరాలయం, గోసలకురపల్లి శరభరాయస్వామి, ఎ.కొత్త కోట చంద్రమౌళీశ్వరాలయం, ఎర్రపల్లి నందీశ్వరాలయాల్లో విశేషాభిషేకాలు, పూజలు జరిగాయి. స్థానిక మృత్యుంజయేశ్వరాలయంలో రాత్రంతా భక్తులు జాగారణ వుండి స్వామివారికి జాముల అభిషేకాల్లో పాల్గొన్నారు. నందీశ్వరాలయం ఎర్రపల్లిలో జాతర జరిగింది.

ఎ.కొత్తకోటలో అలరించిన శివకోటి

చౌడేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త మండలంలోని పంచాయతీ కేంద్రం ఎ.కొత్తకోటలో నిర్వహించిన శివకోటి భక్తులను అలరించింది. చంద్రమౌళీశ్వరాలయ నిర్మాణ దాత, శ్రీ హరిహర హనుమదీశ్వర శ్రీ అయ్యప్ప సాయి రాం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు, సనాతనధర్మ పరిరక్షణా అవార్డు గ్రహీత ఎస్కే వెంకట్రమణారెడ్డి ఆయన సతీమణిమహాశివరాత్రిని పురస్కరించుకొని ఆలయంలో హోమాది కార్యక్రమాలు జరిగాయి.

చంద్రమౌళీశ్వర ఆలయ నూతన కమిటీ ఎన్నిక

చౌడేపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త మండలంలోని పంచాయతీ కేంద్రం ఎ.కొత్తకోటలోని చంద్రమౌళీశ్వరాలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. శ్రీ హరిహర హనుమదీశ్వర శ్రీ అయ్యప్ప సాయిరాం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు, సనాతనధర్మ పరిరక్షణా అవార్డు గ్రహీత ఎస్కే వెంకట్రమణారెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ఆలయ నర్వహణా బాధ్యతలను నిర్వహిస్తారన్నారు. దీనంతటికీ తన సహకారం ఎల్లవేళలా వుంటుందన్నారు.

వీరభద్రునికి గణనాధుని పట్టు వస్త్రసాలు సమర్పణ

ఐరాల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మండల కేంద్రం ఐరాల మఠంపల్లెమిట్ట వద్ద వెలసిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వాములవారికి మహాశివరాత్రి సందర్భం గా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం తరపున బుధవారం పట్టువస్త్రాలను సమర్పించారు. స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పెంచల కిషోర్, అర్చకులు మఠంపల్లె మిట్టకు చేరుకుని స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ధర్మకర్త సాయిశ్వరరెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు మండల టీడీపీ కన్వీనర్ గిరిధర్‌బాబు, జడ్పీటీసీ సుచిత,ఆత్మ మాజీ ఛైర్మన్ అయిరాల రాజేష్‌రెడ్డి తదితరులతో కలసి మంగళవాయిద్యాల నడుమ పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి ఆలయంలో అందజేశారు.

శ్రీకాళభైరేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు

తవణంపల్లె, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మండల కేంద్రం తవణంపల్లెలో ఎత్తైన కొండపై వెలసిన శ్రీకాళభైరేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అర్చకులు ఉదయం అంకురార్పణ, కలశప్రతిష్ట, గణపతిహోమం, లక్షబిల్వార్చన, సాయంత్రం మృత్యుంజయ హోమం, రుద్రహోమం, లలిత సహస్రనామం, పూర్ణాహుతి, రాత్రి 7 గంటలకు మహా అఖండ కర్పూరహారతి తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే ఆలయంలో వెలసిన సుమారు 10 అడుగుల ఎత్తైన ఏకవాయు శివలింగానికి ఆలయ అర్చకులు సంప్రదాయం ప్రకారం ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.అలాగే సాయంత్రం 4 గంటలకు ప్రదోషకాలమందు నందీశ్వరునికి అభిషేకం నిర్వహించారు. ఇదిలా వుండగా మహాశివరాత్రి సందర్భంగా శివమాల ధరించిన భక్తులు రాత్రి ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అగ్నిగుండ ప్రవేశం అనంతరం స్వామివారికి ఆలయంలో ఇరుముడులను సమర్పించారు. అశేష భక్తజనంతో ఆలయం ఉదయం నుండి రాత్రి వరకు కిటకిటలాడింది.

భైరవ వాహనంపై ఊరేగిన కాళభైరవుడు ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి స్వామివారు తనకు అత్యంత ప్రీతిపాత్రమైన భైరవ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి అలంకార భూషితులైన స్వామివారిని భైరవవాహనంపై వుంచి గ్రామపురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు.

అరగొండలో..... మండలంలోని అరగొండలో శ్రీస్వయంభువనేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అరగొండ పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున భక్తులు ఆలయాన్ని దర్శించుకున్నారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలోని శివాలయాలలో కూడా మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కాళభైరవునికి గణనాధుని పట్టువస్త్రసాల సమర్పణ

తవణంపల్లె, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:

తవణంపల్లె శ్రీకాళభైరవేశ్వర దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోతవ్సాలను పురస్కరించుకుని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం తరపున బుధవారం పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పెంచల కిషోర్, అర్చకులు తవణంపల్లె చేరుకుని స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో కాణిపాకం ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా ప్రముఖ పుణ్యక్షే త్రమైన అర్దగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానం తరపున శ్రీకాళభైరేశ్వరాలయంకు పట్టువవస్త్రాలను సమర్పించారు. ఈమేరకు ఆలయ ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, సిబ్బంది తవణంపల్లె చేరుకుని పట్టువస్త్రాలను సమర్పించారు.

పలు ఆలయాలకు కాణిపాకం దేవస్థానం పట్టువస్త్రసాల సమర్పణ

కాణిపాకం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మహాశివరాత్రి పండుగ పర్వదినంను పురస్కరించుకుని జిల్లాలోని పలు ఆలయాలకు కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం తరపున బుధవారం స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈమేరకు ఐరాల శ్రీవీరభద్రస్వామి ఆలయం, మొగిలి శ్రీమొగిలీశ్వర దేవస్థానం,కుళ్ళంపల్లె భద్రకాళి సమేత వీరభద్ర ఆలయం, మండల కేంద్రం తవణంపల్లె శ్రీకాళభైరేశ్వరాలయంలకు కాణిపాకం దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించారు.ఈమేరకు పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు, వేదపండితులు ఆయా ఆలయాలకు చేరుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

ఘనంగా బాట గంగమ్మ పూజలు

పూతలపట్టు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త మండలంలోని తేనేపల్లి పంచాయతీ బిజీ మిట్టూరు గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న బాట గంగమ్మ ఆలయంలో చుట్టుపక్కల గ్రామాల మండలాల నుండి పూజలు నిర్వహిస్తారు. బుధవారం మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. దీంతోపాటు వీధి నాటకాలు కోలాటాలు రాత్రి 9 గంటలకు ఆర్కెస్ట్రా సంస్కృతిక కార్యక్రమాలు కార్యనిర్వహణలకు తెలిపారు. గురువారం ఉదయం నాలుగు గంటలకు అగ్నిగుండం జరుగును గ్రామస్తులు అన్నారు.

ఆసుపత్రిలో ఆధునిక ల్యాబ్ ఏర్పాటుపై సమీక్ష

పలమనేరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:

పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక ల్యాబ్ ఏర్పాటుపై ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతారాణి,వైద్యులతో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సమీక్ష నిర్వహించారు.బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు,సుధాకర్,వైద్యులు,ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు.సకాలంలో ఆధునిక ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు.

అనాధ శవానికి దహన సంస్కారాలు



పలమనేరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త: అనాధ శవానికి దహన సంస్కారాలు చేపట్టి పలమనేరు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు వారి మానవత్వాని చాటుకున్నారు.పలమనేరు పట్టణంలో ఈనెల 24న సుమారు 50 సంవత్సరాల యాచకుడు మారెమ్మగుడి వీధిలో మృతి చెందడం జరిగింది.స్థానికుల గుర్తించి పలమనేరు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు మృతదేహాన్ని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పలమనేరు హెల్పింగ్ హ్యాండ్ సభ్యులు శివ,శక్తి,నాగేంద్ర,నరేంద్ర,పృద్వీ,జీలు సహకారంతో స్థానిక గాంధీనగర్ స్మశాన వాటికలో మృతదేహానికి దహన సంస్కారాలు చేపట్టారు.

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు

కల్లూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త పులిచెర్ల మండలం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు చేశారు. ఆలయాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు వైసీపీ నాయకులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి ప్రకాష్ శర్మ పూర్ణకుంభముతో స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. రెడ్డి వారి పల్లి పంచాయతీ చిచీలీ వారిపల్లి శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు

వెదురుకుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : శివరాత్రి ఉత్సవాలకు మండలంలోని మాంబేడు పంచాయితీ పరిధిలోని డిఆర్ఎన్.కండిగ సమీపంలోని అరుణగిరి కొండ పై వేసిన జ్ఞానప్రసూనాంబ సమేత కొండమల్లీశ్వర ఆలయం, చవటగుంటలో వేలసినొ న మీనాక్షి సమేత ఆవుదేవర నందీశ్వర ఆలయం, గంటావారిపల్లె పంచాయితీ పరిధిలోని ముతాలం వద్ద వేలసిన మరకతవళ్ళి సమేత సిదేశ్వరస్వామి ఆలయం, బ్రాహ్మణపల్లె పంచాయితీ పరిధిలోని కమ్మకండిగ సమీపంలోగల స్వయంభూ సిద్దేశ్వరస్వామి ఆలయం, తిరుమలయ్యపల్లెలోగల బండేమ్మ కొమరేద్దయ్య సమేత ఆవుదేవర నందీశ్వరస్వామి ఆలయాలలోశివరాత్రిపర్వదినంపురష్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు.

వేడుకగా శివపార్వతుల కళ్యాణం : మండలంలోని శివాలయాలలో శివపార్వతుల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా పూలు,ఆభరణాలు, పట్టువస్త్రాలతో అలంకరించారు. వేద పురోహితుల మంత్రోచ్చరణ నడుమ మంగళవాధ్యలతో కళ్యాణం నిర్వహించారు. కనుల పండువుగా శివపార్వతుల కళ్యాణ మహో త్సవ వేడుకలు నిర్వహించారు. రాత్రి ఆలయాల వద్ద శివజాగరణకు నిర్వహకులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద సౌకర్యలు కల్పించారు. ఆలయ ధర్మకర్తలు పేట రాధాకృష్ణాన రెడ్డి, కృష్ణా రెడ్డి, బట్టే చాణిక్య ప్రతాప్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్టు షార్క్యూట్‌తో చెరకు తోట దగ్ధం

వెదురుకుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :

మండలంలోని విద్యుత్ షార్టు షార్క్యూట్‌తో చెరకు తోట దగ్ధమై సుమారు నాలుగు లక్షల రూపాయాలు నష్టం వాటిలి నట్లు గ్రామస్థులు తెలిపారు. యనమలమంద హరిజనవాడకు చెందిన కృష్ణయ్య భార్య చిన్నక్క, చెంగులయ్యలకు చెందిన నాలుగు ఎకరాల తోట విద్యుత్ తీగల నుంచి రాలిన నిప్పు రవ్వలు తోటలో పడటంతో కాలిపోయిందన్నారు. సమాచారం తెలిసి గంగాధర నెల్లూరు నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జీ ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ యుంగధర్ పొన్నా గ్రామంకు చేరుకుని కాలిన చేరకు తోటను పరిశీలించారు. రైతులను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని బరోసా ఇచ్చారు. ఆయనతో పాటు జనసైనికుడు సమీర్, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నమలై, మీడియా కో ఆర్డినేటర్ చంద్రమౌళి పాల్గొన్నారు.

కెసి ఆస్పత్రిఅధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త కుప్పంలోని కెసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా॥ మంజునాథ్ నేతృత్వంలో మహాశివరాత్రి సందర్భంగా గుడుపల్లె మండలం మల్లప్పకొండపై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డా॥ మంజునాథ్, డా॥ బాలాజీ, డా॥ శిల ్పలు సుమారు 300మంది ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎండి డా॥ మంజునాథ్ మాట్లాడుతూ మల్లప్పకొండకు వచ్చే భక్తుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని తమవంతుగా నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబు కుటుంబీకుల పేరిట ఆలయంలో అర్చనలు

కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

గుడుపల్లె మండలం మల్లప్పకొండపై వెలసిన శ్రీ మల్లేశ్వరాలయంలో శివరాత్రి సందర్భంగా సిఎం చంద్రబాబునాయుడు, వారి కుటుంబీకుల పేరిట ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం దంపతులు అర్చన చేయించారు. ఈసందర్భంగా పిఎస్ఎం మాట్లాడుతూ మహాశివుడి ఆశీర్వచనాలు కుప్పం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని కోరుకున్నట్లు చెప్పారు. టిటిడి బోర్డుసభ్యుడు వైద్యంశాంతారాం, మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, గుడుపల్లె టిడిపి అధ్యక్షుడు బాబు, మాజీ అధ్యక్షుడు హేమాంబరగౌడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

హరోంహర.. శంభోశంకరా !!

కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త మహాశివరాత్రి పండగను కుప్పంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శివాలయాలు కుప్పం మండలం కంగుంది దుర్గంపై వెలసిన శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి, శ్రీ విరూపాక్షేశ్వరస్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గిరిజా కళ్యాణాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు, నాటక ప్రదర్శన, సేవాగాళ్ల ఆట, తమటం ఎడు ్డకు పూజలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని కూసూరు అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ కైలాస పరమేశ్వరుడి ఆలయంలో సైతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద భక్తులు రాత్రి జాగరణ చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గుడుపల్లె మండలం మల్లప్ప కొండపై వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామికి ఉదయం నుంచే అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. కుప్పం పట్టణం పాతపేట శ్రీ సోమేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు చేపట్టారు. ప్యాలస్ ఎక్స్‌టెన్షన్‌లో వెలసిన శ్రీవిశ్వశాంతి ఈశ్వరర్‌స్వామికి రు ద్రాభిషేకం,పూజలు చేశారు. అలాగే వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో సైతం ప్రజలు శివరాత్రి సందర్భంగా జాగరణ చేశారు.

కంగుందిలో పెద్దఎత్తున కబడ్డీ పోటీలు ప్రారంభం

కుప్పంరూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త మండలంలోని కంగుంది గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా పెద్దఎత్తున కబడ్డీ పోటీలు బుధవారం మొదలయ్యాయి. ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాలకు చెందిన జట్ల క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. స్థానిక శ్రీ కాళికాంబ ఆలయం వద్ద ఈ పోటీలను నిర్వహించారు. పోటీలు తిలకించేందుకు స్థానికులేకాక చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, యువత హాజరయ్యారు. కాగా శివరాత్రి సందర్భంగా కంగుంది గ్రామంలో పరుష నిర్వహించారు. గ్రామంలో వివిధ రకాల దుకాణాలు ఏర్పాటుచేశారు. రాత్రంతా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమాల్లో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారాం , రాష్ట్ర నేతలు గోపీనాథ్, డా॥ వెంకటేష్, మాజీ గంగమ్మగుడి ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర, స్థానిక నేతలు విసి మంజునాథ్, దివాకర్, ధనశేఖర్, తిరుపతి, మునాఫ్, షరీఫ్, రాజే ంద్ర తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామికి విశేషపూజలు-అన్నదానం

తొట్టంబేడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త మహాశివరాత్రిని పర్వదినాన్ని పురస్కరించుకుని తొట్టంబేడు గ్రామంలోని కొత్తూరులో వెలసిన రామలింగేశ్వర స్వామి వారికి గ్రామ ప్రజలు అభిషేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానాన్ని నిర్వహించారు. ఉదయాన్నే శివనామస్మరణతో కార్యక్రమాలు ప్రారంభించిన గ్రామంలోని భక్తులు, రామలింగేశ్వరస్వామికి ప్రకాష్, భువన, ముని, శ్రీను మరియు వెంకటాచలపతిల ఆధ్వర్యంలో స్వామివారికి నివేదించారు. ఉదయం నుంచి ఉపవాసదీక్షలో న్న వెయ్యిమందికి పైగా భక్తజనకోటికి పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాదాన్ని గ్రామానికి చెందిన భక్తకమిటీ సభ్యులు పంపిణీచేశారు. కార్యక్రమంలో తెదేపా బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్‌రావు, పురపాలక సంఘ మాజీకౌన్సిలర్ డా.నివేదిత మోరే, బిసి విభాగం సీనియర్ నాయకులు చిల్లకూరు బాలసుబ్రమణ్యం, భీమాల భాస్కర్, చిల్లకూరు రామ్మూర్తి, చిల్లకూరు దశరధయ్య, వీరాస్వామి, మణి, శ

తిరుపతి డివిజన్

హర హర మహాదేవ శంభో శంకర

చంద్రగిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: హరహర మహాదేవ శంభో శంకర అంటూ భక్తుల శివనామ స్మరణలతో కిటకిటలాడాయి. ఇందులో భాగంగా చంద్రగిరిలో శ్రీశ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయం(పుట్టాలమ్మ గుడి) లో మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రధాన ఆలయ అర్చకులు ఆర్.శివకుమార్ శర్మ ఉదయం 7 గంటల నుండి గంటల వరకు రుద్రహోమం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మొక్కల వెంకటరమణారెడ్డి, కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు గ్రామోత్సవం నిర్వహించారు. దివంగత వళ్ళెమ్మ, అన్న మహంకాళి శంకరాచ్చారి జ్ఞాపకార్థం తమ్ముడు ఎం.బాలసుబ్రమణ్యం ఉదయం నుండి రాత్రి వరకు భక్తులకు ప్రసాద వితరణ గావించారు. అదేవిధంగా స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు జగదీష్ ప్రసాద్, రియల్టర్ ఓంకార్ భరధ్వాజ్ సంయుక్త ఆధ్వర్యంలో భజన బృందానికి తేనీరు, పండ్లు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు.

శివాలయాలలో చెవిరెడ్డి సారె

రామచంద్రాపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి శివాలయాలలో బుధవారం సారెను సమర్పించారు. బొప్పరాజు పల్లి లోని బుగ్గమల్లేశ్వర స్వామి, రేకలచేను సమీపంలోని జన్మస్థల శివాలంలో, రాయలచెరువు కట్ట క్రింద వెలసియున్న శ్రీ భవానీ శంకర ఆలయంలో, గంగిరెడ్డిపల్లి సమీపంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి సారెను సమర్పించి పట్టువస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహ్మానందరెడ్డి, జడ్పీటిసి ఢిల్లీరాణి, వైసిపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు యశ్వంత్ రెడ్డి, శంకర్ రెడ్డి, మురగయ్య, తదితరులు పాల్గొన్నారు.

నమ:శ్శివాయ నామంతో ప్రతిధ్వనించిన శివాలయాలు

తిరుపతి(రవాణ),ఫిబ్రవరి 26ప్రభాతవార్త: ఆధ్యాత్మి కనగరం తిరుపతి బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు ఓనమ:శ్శివాయ నామంతో ప్రతిధ్వనించాయి. నగరంలోని అన్ని శైవాలయాలు విద్యుద్దీపకాంతులతో దేదీప్యమానంగా వెలుగాందాయి. ఉదయం నుండి అన్ని శైవాలయాల్లోని మహాశివుని లింగ అభిషేకాలు జరిగాయి. తిరుపతిలో కపిలతీర్థం, ముక్కోటిశి వాలయం. యోగిమల్లవరంలోని శివాలయాలతోబాటు తిరుపతి మంచినీళ్ళగుంటవద్దఉన్న అన్నపూర్ణసమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన పూజారి సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. ఎల్ఎస్నగర్వద్దఉన్న భ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఆలయం ధర్మకర్త చెంగారెడ్డి, బాలయ్య, ఆలయ ఛైర్మన్ ఉమాపతి పూజలు నిర్వహించారు. స్వామివారికి విశేష అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయాల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

భక్తులను ఆకట్టుకున్న శ్రీ పరశురామేశ్వరుని అలంకరణ

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డులో వెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయ ఆవరణలో మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన పరశురామేశ్వరుని అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. పుత్తూరు ఉపాధ్యాయ, మిత్ర బృందంచే సర్వంగా సుందరంగా వివిధ పుష్పాలతో అలంకరించారు. ఉపాధ్యాయ బృందం తమవంతు విరాళాలను సేకరించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శ్రీ సదాశివుని శ్రీ కామాక్షిదేవి ఆశీస్సులు అందుకున్న గాలి జగదీష్

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మహా శివరాత్రి సందర్భంగా నగరి నియోజకవర్గయువ నాయకుడు గాలి జగదీష్ పలు ఆలయాల్లో శ్రీ సదాశివుని కామాక్షిదేవిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. పుత్తూరు మండలం నేసనూరు, ఎగువగూళూరు కట్టమీద శివాలయాలను దర్శించుకున్నారు. అలాగే గేటు పుత్తూరు శిలకార వీధిలోని శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయంలో అన్నదాన పాల్గొన్నారు.

పలు శివాలయాల్లో పాల్గొన్న మాజీ మంత్రి రోజా

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: బుధవారం మహా శివరాత్రి సందర్భంగా పుత్తూరు మండల పరిధిలోని పలు శివాలయాల్లో మాజీ మంత్రి రోజా విశేష పూజలు చేశారు. మండలంలోని తొరూరు మూలకోన, నాగలేరు, సదాశివకోన శివాలయాల్లో విశేష పూజలు చేశారు. స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనానంతరం వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వైభవంగా మహా శివరాత్రి వేడుకలు

విజయపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మండలంలో బుధవారం మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగింది. మండలంలోని గంగమాంబాపురంలో నందీశ్వరుడికి అభిషేకం నిర్వహించి పూజలు చేశారు. పన్నూరులో ఆనందవల్లి ఇష్టకామేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. చెంగమనాయుడు కండ్రిగలో సహస్ర లింగేశ్వరుడికి లక్షబిల్వార్చన కార్యక్రమం జరిగింది. జగన్నాథపురంలో శ్రీరామనామ క్షేత్రంలో ఈశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. చిన్న జంబాడలో జంబులింగేశ్వర స్వామిని, పాతార్కాడులో శివుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. మండలం నుంచి భక్తులు శ్రీకాళహస్తి, కైలాసనాథకోన, సదాశివకోనకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్లారు.

జంబు లింగేశ్వరస్వామి సేవలో మాజీ మంత్రి రోజ మండలంలోని చిన్న జంబాడలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకునఇ జంబు లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు జయరామరాజు, చంద్రశేఖర్రాజులు మాజీ మంత్రిని శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు శివరాజు, వైస్ ఎంపీపీ మంజు బాలాజీ, నాయకులు శేఖర్రాజు, మురళీకృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం, భాస్కర్రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు విరివిగా అన్నదానాలు

.తొట్టంబేడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సన్నిధివీధిలోని జలవినాయకుని ఆలయం ఎదురుగా సుమారు 6వేలమందికి శివయ్య భక్తులకు ఆత్మీయ విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా సంస్థ అధ్యక్షులు హేమకుమార్ మాట్లాడుతూ భక్తులకు ఆత్మీయ విందు భోజనం అందించడం తమ పూర్వజన్మసుకృతమన్నారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సాయికిరణ్, నారాయణ, షరీఫ్, అంజయ్య, శ్రీనివాసులు, రాజశేఖర్, శివ, మునస్వామి, ప్రదీప్కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1980-81 బ్యాచ్ పదోతరగతి చదివిన వారు స్థానిక నెహ్రూవీధిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 2వేలమందికి అన్నదానం చేయగా, దివంగత ప్రధానోపాధ్యాయుడు మునిగోపాల్ కుమారుడు వేణు ఆధ్వర్యంలో తేరువీధిలో అన్నదానం భక్తులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత సత్రవాడ ప్రవీణ్ తదితరులు హాజరయ్యారు. అనంతరం కైలాస్గ్రౌండ్ వద్ద ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు అల్పాహారం, భోజన వితరణ కార్యక్రమాలు చేపట్టారు. కాగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముత్యాలపార్థసారథి ఆధ్వర్యంలో సన్నిధివీధిలోని ఆంజనేయస్వామి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మహాశివరాత్రి బందోబస్తును పర్యవేక్షించిన ఎస్పీ

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త శ్రీకాళహస్తి పట్టణంలోని మహాశివరాత్రి సందర్భంగా వాయులింగేశ్వరస్వామి బందోబస్తు ఏర్పాట్లును జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పర్యవేక్షించారు. శివరాత్రి సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్యూలైన్లను పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బందికి, భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు.మహిళలు, చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కడా తోపులాట జరగకుండా చూడాలని ఆదేశించారు. అంతేకాకుండా క్యూలైన్లు పర్యవేక్షించాల్సిందిగా అధికారులు మరియు సిబ్బందికి సూచించారు. స్వయంగా కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతరం క్యూలైన్లను, అధిక రద్దీ ఉన్న ప్రదేశాలను పర్యవేక్షిస్తూ దానికి అనుగుణంగా అధికారులకు సూచనలు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని శివాలయాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో 398 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులు సురక్షితంగా, సులభతరంగా దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. మహాశివరాత్రి రోజున పురవీధుల్లో డ్రోన్స్ కెమెరాతో నిరంతర పర్యవేక్షణ ఉంచామన్నారు. అనంతరం ఆలయ ఇఓ టి.బాపిరెడ్డితో చర్చించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి బి.హేమంత్, అడిషన్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుమల అడిషనల్ ఎస్పీ ఐ.రామకృష్ణ,, డిఎస్పీలు నరసింహమూర్తి,రామకృష్ణ, చెంచుబాబునాయుడు, విజయశేఖర్,సిఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పరమేశ్వరుని సేవలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం

నారాయణవనం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బుధవారం ఉదయం కైలాసకోనలో వెలసిన స్వామి,అమ్మవారి సేవలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ట్రస్టు భోర్డు మాజీ ఛైర్మన్ బత్తల భాస్కర్యాదవ్, ఉత్సవ నిర్వాహకులు శ్రీనివాసులుయాదవ్, ఇఓ ఎం కృష్ణానాయక్, సభ్యులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామి, అమ్మవారి దర్శనం అనంతరం వేదమంత్రాలతో ఆశీర్వాదించారు. సాయంత్రం 4గంటలకు పిచ్చాటూరు మండలం రామగిరిలో వెలసిన శ్రీ వాలీశ్వరస్వామి, నాగలాపురం మండలం సురుటుపల్లిలో ప్రసిద్ధి చెందిన శ్రీ మరగదవల్లీ సమేత పల్లికొండేశ్వరుని సేవలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకులు స్వాగతం పలికిన తర్వాత దర్శనం ఏర్పాట్లు కల్పించారు. ఎమ్మెల్యేను దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

లారీ ఢీకొని మోటారుసైకిలిస్టు దుర్మరణం

నారాయణవన ం, ఫి బ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలోని అరణ్యకండ్రిగ పంచాయతీ పడవేటమ్మయానాదికాలనీ సమీపం భారత్ పెట్రోల్బంక్ వద్ద లారీ ఢీకొని యువకుడు దుర్మరణం చెందిన సంఘటన బుధవారం మహా శివరాత్రి పండుగ వేళ చోటు చేసుకుంది. మండలంలోని వెత్తలతడుకు ఆదిఆంధ్రవాడకు చెందిన నేల్లెపల్లి కుమార్ కుమార్ కుమారుడు ఎన్ గోకుల్(20)ని లారీ ఢీకొన్న ప్రమాదంలో దుర్మరణం చెందాడు. పూర్తి వివరాలు ఇలా వున్నాయి. వెత్తలతడుకు ఆదిఆంధ్రవాడకు చెందిన గోకుల్ మోటారుసైకిల్లో కైలాసకోనకు వెలుతుండుగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ గోకుల్ను తిరుపతి రుయాకు తరలిస్తుండుగా మార్గ మద్యలో మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మోటారుసైకిల్ నుజ్జు నుజ్జు అయ్యింది. ఎస్ఐ రాజశేఖర్ ప్రమాదానికి కారణమైన లారీని, లారీ డ్రైవర్ని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీసిటీలో జాతీయ భద్రతా వారోత్సవాలు ప్రారంభం

సత్యవేడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు బుధవారం శ్రీసిటీలో ప్రారంభమైంది. శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్) సతీష్ కామత్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఆయన శ్రీసిటీ సిబ్బంది, స్థానికులకు ఈ కార్యక్రమం ప్రాధాన్య తను వివరించి, వారిచే భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. శ్రీసిటీ మేనేజింగ్డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో యాక్సిడెంట్లు, ఇతర ప్రమాదాలు నివారించడానికి భద్రత అంశాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు అవగాహన పెంచడమే ఈ భద్రతా వారోత్సవాల లక్ష్యమన్నారు. పని ప్రదేశాల్లో అధిక శాతం ప్రమాదాలు అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్ల సంభవిస్తాయన్న ఆయన, దీనిని నివారించేందుకు శ్రీసిటీ, పరిశ్రమలు కలసి తరచూ తమ ఉద్యోగులు, కార్మికులకు భద్రత పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ వైస్ప్రెసిడెంట్(ప్రాజెక్ట్స్) ఎన్.శేఖర్, సెక్యూరిటీ, విజిలెన్స్ హెడ్ వై.రమేష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రమాదాల నివారణ కోసం చేపట్టాల్సిన ముందస్తు భద్రత చర్యల ఆవశ్యకతను వివరించారు. భద్రతా వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలతో పాటు శ్రీసిటీ ఉద్యోగులు, ఈ ప్రాంతంలోని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీసిటీ మేనేజర్(సేఫ్టీ) నరేంద్రబాబు తెలిపారు. మార్చి 4న ముగింపు ఉత్సవం జరుగుతుందన్నారు.

సార్థరహిత సేవలే పరమేశ్వరుని అభిమతం

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త స్వార్థరహిత సేవలే పరమేశ్వరుని అభిమతం అని మాజీ శాసన సభ్యుడు ఎస్సివి నాయుడు అన్నారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన మాజీ ఎంఎల్ఏ తన అనుచరులతో ముక్కంటీశుని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శివయ్యను శివరాత్రి పర్వదినాన దర్శించుకోవటం ఎంతో పుణ్యమన్నారు. కాగా మరో మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆయన అనుచరులతో కలసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయన శివమాల ధరించి శివయ్యను దర్శించుకున్నారు.

తొండమాన్పురంలో బ్రహ్మోత్సవాలు: అంకురార్పణ

శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మండలం తొండమాన్పురంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఆలయంలోని మండపంలో ధ్వజారోహణం కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఆలయ డెప్యూటి ఇఓ దేవేంద్ర బాబు, సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి రెడ్డి,అర్చకులు రమణాచార్యులు,బాబూ,కృష్ణగురుకుల్, జయకుమార్, గోపి,మాధవాచార్యులు పాల్గొన్నారు. శాస్త్రోక్తంగా పూజలుజరిపి ధ్వజారోహణ కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు హాజరు కాగా ధ్వజస్థంభంపై ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళ హస్తీశ్వరాలయ మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, తొండమాన్పురం సర్పంచ్ బర్రెహేమభూషణ రెడ్డి, పగడాల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎప్పుడు లేని విధంగా ఏర్పాట్లు: భక్తులుసంతృప్తి

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేసామని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది చరిత్రలో లిఖించిదగిన విధంగా ఏర్పాట్లు చేసామన్నారు.ఈ ఏడాది తాము తమ కుటుంబం ఆలయంలో పత్తెనం చెలాయించలేదు. అంతేకాక కంచుగడప వద్ద కూర్చొని వచ్చిన భక్తులకు ముందు తన దర్శనం ఇవ్వలేదన్నారు.తాముస్వామిగా కూర్చొలేదన్నారు.వచ్చిన భక్తులకు రుద్రాక్షలు ఇవ్వలేదన్నారు.తాము వచ్చిన భక్తులకు సుదర్శనం కల్పించామన్నారు. నభూతో అన్నట్లు దర్శనం కల్పిస్తామని భరోసా ఇచ్చామని ఈ మేరకు అవకాశం కల్పించామన్నారు. వచ్చిన ప్రతి భక్తుడు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారన్నారు.ఇక తాము ముందుగా ఇచ్చిన హామీ మేరకు వచ్చిన ప్రతి భక్తునికి ఉచిత ప్రసాదం, మహిళా భక్తులకు అమ్మవారి ప్రసాదంగా జాకెట్, పసుపు కుంకుమ అందించామన్నారు. ఉత్సవాల్లో కొత్త దనాన్ని ఆపాదించామన్నారు.సంప్రదాయ కళలకు అవకాశం కల్పించామన్నారు.యువత ఉత్సవాల్లో ఉర్రూతలూగించారన్నారు.ఇక ఉత్సవాల్లో సమయపాలనను పాటిస్తున్నారన్నారు. వచ్చిన భక్తులకు సుదర్శనం కల్పించుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయటంలో అధికారుల సహకారం అద్భుతం అన్నారు. ప్రధాన ఉత్సవాలు మరో నాలుగు రోజులు ఉంటాయన్నారు.

పరశురామేశ్వరుని పల్లకి సేవ

శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త శ్రీకాళ హస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం గుడి మల్లంలో వెలసిన ఆనంద వళ్ళి సమేత పరశురా మేశ్వ రాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం పల్లకి సేవను నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం ఆలయం లో స్వామిఅ మ్మవార్లను చక్కగా ఆలంకరించి పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు హాజరయ్యారు. ఈ నెల 27 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు చైర్మెన్ గిరిబాబునాయుడు వివరించారు.స్వామి అమ్మవార్ల అలంకరణ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాలకు శాసనసభ్యుడు బొజ్జ సుధీర్రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ,రిషితారెడ్డి.కృష్ణవేణి.మాజీ సర్పంచ్ పద్మనాభనాయుడు తదితరులు పాల్గొన్నారు.

శివయ్యసేవలో జిల్లా కలెక్టర్

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్తశ్రీకాళహస్తీశ్వరాల యంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినం బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. స్వామి అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్న వారికి వేదపండితులచే ఆశీర్వదించారు. కాగా దర్శనానంతరం కలెక్టర్ సేవా కమిటి రథ సారధి రంగినేని చెంచయ్యనాయుడుతో బుధవారం భక్తుల దర్శనాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక ఆర్డిఓ భానుప్రకాష్రెడ్డి, ఎఎస్పి రవిమనోహాచారి, శ్రీకాళహస్తి డివైయస్పి నరసింహామూర్తితో బందోబస్తుకు సంబంధించి వాకబు చేసారు.

చిన్నశేష వాహనంపై స్వామి

శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మండలం తొండమాన్పురంలోని టిటిడి కి అనుబంధంగా ఉన్న ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభ మయ్యాయి. బుధ వారం రాత్రి వాహనసేవలు ప్రారంభం అయ్యాయి.ఈ నేపథ్యం లో చిన్నశేష వాహనంపై శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంక టేశ్వరస్వామి ని గ్రామంలో ఊరేగింపు జరిపారు. ఊరేగింపులో గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఆలయాధికారులు డెప్యూటి ఇఓ దేవేంద్రబాబు,సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్, రవికుమార్రెడ్డి అర్చకులు రమణాచార్యులు, బాబు, జయ కుమార్, గోపి,మాధవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

హర హర మహాదేవ శంభో శివశంకర

తిరుపతిరూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మహాశివ రాత్రిని పురస్కరించుకుని శైవ క్షేత్రాలన్ని శివనామ స్మరణతో మారుమ్రోగాయి. భక్తులు ఉదయాన్ని స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో శివాలయాలను సందర్శించారు. తిరుపతిరూరల్ సి.గొల్లపల్లిలో శివకోటి శివాలయంలో వెలసిన శ్రీప్రసన్న పార్వతీసమేత నీలకంఠేశ్వరస్వామి దేవస్థానములో శివరాత్రి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు మహా శివరాత్రి 17వ వార్షికోత్సవమును వైభవంగా నిర్వహించారు. బుధవారం రాత్రి శివపార్వతుల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కె.తులస రామిరెడ్డి తెలిపారు. రాత్రి 12:30గంటలకు లింగోద్భవ శుభ సమయాన బిల్వార్చన, మూలమూర్తికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిశేకం, ప్రాయశ్చిత హోమం, జయాది హోమం, మహాపూర్ణాహుతి కలశ ఉద్వాసన, ప్రోక్షణ, ఆశీర్వచనమ్, తీర్థప్రసాదాలు వితరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బి.బ్రహ్మయ్య శర్మ, ఆలయ ఇన్చార్జి ఈశ్వరరెడ్డి, సర్పంచ్ విడుదల రవి, ఉప మండలాధ్యక్షుడు మాధవరెడ్డి, నిరంజన్రెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివాలయాలు దర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

తిరుపతిరూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ ఉమ్మడి మంగళం పంచాయతీలలో తిరుమలనగర్లో వెలసిన అన్నపూర్ణ సమేత ఈశానేశ్వర నవలింగ క్షేత్రం ఆలయాలతో పాటు అవిలాలలో వెలసిన శ్రీకపిలేశ్వరస్వామి ఆలయాలను ఎమ్మెల్యే పులివర్తి నాని దర్శించారు. ఎమ్మెల్యేకి ఆయా గ్రామ పంచాయతీలో టిడిపి నేతలు, ఆలయాధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. శివాలయాలలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం అర్చకులు వేదవచనంతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, ఈశ్వరయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

కమనీయం... ఆదిదంపతుల కళ్యాణం..

రేణిగుంట ఫిబ్రవరి 26 ప్రభాతవార్త రేణిగుంట మండలం గాజుల మండ్యం (మాండవ్య మహర్షి పురం) పవిత్ర స్వర్ణముఖి తీరంలో పంచాలయాలలో ప్రసిద్ధిదిగా విరాజిల్లుతున్న శ్రీ కామాక్షి సమేత శ్రీ మూలస్థానేశ్వర ఆలయంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం నుండి శ్రీదేవి దేవరలకు విశేష పూజలు,అయ్యవారికి ప్రత్యేక అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకుడు దక్షిణామూర్తి వేద పండితులతో ఆలయ నిర్వహకుడు జువ్వల ధనుంజయ రెడ్డి పర్యవేక్షణలో జరిపించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆది దంపతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. తమ ఇష్ట వాహనమైన నందిపై ఊరేగి భక్తులను కటాక్షించారు. అర్ధరాత్రి లింగోద్భవ దృశ్యం వీక్షించి భక్తులు తన్మయత్వం చెందారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలక్కుండా జువ్వల ధనుంజయ రెడ్డి ఆయన సోదరులు, జగదీష్ రెడ్డి, గ్రామస్తులు జాగ్రత్తలు తీసుకున్నారు. మండలంలోని శివాలయాలన్ని భక్తజన సందోహంతో కిటకిటలాడాయి.

శ్రీ రామలింగేశ్వరస్వామి మహా శివరాత్రి వేడుకలు

సత్యవేడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలో బుధవారం మహా శివరాత్రి వేడుకలు ఆలయంలో మాజీ ఎంపీటీసీ వెంకటేశులు, మురగయ్య, రంగనాథం తదితరుల పర్యవేక్షణలో కన్నుల పండుగ జరిగిం

గూడూరు డివిజన్

శ్రీ సోమేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం

గూడూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో వెలసియున్న శ్రీ మీనాక్షి దేవి సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకుని బుధవారం తెల్లవారుజామున స్వామి, అమ్మవార్లకు పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయ పాలక మండలి మాజీ అధ్యక్షులు, ఆర్యవైశ్య యువసేన సభ్యులు గాధంశెట్టి గిరిబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో గాధంశెట్టి గిరిబాబుగుప్తా, శ్రీమీనాక్షి సమేత సోమేశ్వర స్వామి ఆలయ అర్చకులు పుల్లయ్య, ప్రసాద్, గొల్ల సునీల్ కుమార్, భక్తులు పాల్గొన్నారు.

అదానీ ఫౌండేషన్‌చే గ్రాస్ సాగు క్షేత్ర ప్రదర్శన

చిల్లకూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : ఆవులు, గేదెలు వంటి పశువులకు ఏడాది పొడవునా ఆహారం తీసుకోవడానికి పచ్చి మేతను అందుబాటులో ఉంచడానికి, కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా అదానీ ఫౌండేషన్ ప్రాజెక్ట్ కామధేను కింద లక్ష పశువుల యజమానులకు సూపర్ నేపియర్ గ్రాస్ సాగులో క్షేత్ర శిక్షణను అందించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లా చిల్లకూరు మండలంలో గుమ్మలదిబ్బ, తమ్మినపట్నం, సమీప గ్రామ పంచాయతీ గ్రామాలైన తమ్మినపట్నం గ్రామ పంచాయతీ గ్రామాలలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అదానీ ఫౌండేషన్ ద్వారా ప్రాజెక్ట్ కామధేను అమలు చేయబడుతోంది. మండలానికి చెందిన పశువుల యజమానులకు ఒక్కో పశువుల యజమానికి 25 అడుగులు, 16 అడుగుల విస్తీర్ణంలో సూపర్ నేపియర్ గ్రాస్ సాగుపై క్షేత్ర శిక్షణ ఇచ్చారు. తమ్మినపట్నం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్.సుబ్రమణ్యం మాట్లాడుతూ రైతులు, పశువుల యజమానులకు సుస్థిర జీవనోపాధి కల్పించేందుకు అదానీ ఫౌండేషన్ కృషి చేస్తోందన్నారు. అదానీ ఫౌండేషన్ అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ షాహుల్ హమీద్, సీఈవోకేఎఫ్‌పీసీఎల్ సీఈవో సీహెచ్ వెంకటేశ్వర్లు, కేఎఫ్‌పీసీఎల్ ట్రెజరర్ షేక్ షఫీ, కేఎఫ్‌పీసీఎల్ ట్రైనింగ్ ఎగ్జిక్యూటివ్ ఎన్.సాయి నాథ్‌తో కలిసి సూపర్ నేపియర్ గ్రాస్ కల్టివేషన్ ఫీల్డ్ శిక్షణను నిర్వహించారు.

అధిక ధరలకు మద్యం అమ్మకాలు..

-ధరలు పెంచి అమ్ముతున్నా పట్టించుకోని అధికారులు

-ఎక్సైజ్ అధికారుల పనితీరుపై ఆరోపణలు

దొరవారిసత్రం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా, దొరవారిసత్రం మండల పరిధిలో ప్రభుత్వం రెండు మద్యం షాపులను కేటాయించిన విషయం తెలిసిందే. మద్యం షాపుల ద్వారా గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని అరికట్టాలని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన మద్యం పాలసీని తీసుకువచ్చి ప్రైవేటు వ్యక్తులకు మద్యం షాపులను కేటాయించి దానికి అనుగుణంగా ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే మద్యం అమ్మకాలు జరిగేలా అధికారులుకు ఆదేశాలు ఇచ్చారు. కాని దొరవారిసత్రం మండల పరిధిలో గత కొంతకాలంగా మద్యం దుకాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు జరుపుతున్నట్టు మందుబాబులు వాపోతున్నారు. ధరలు పెంచి మద్యం అమ్మకాలు జరుపుతున్నా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలలో అధికారుల పనితీరుపై పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. మండల పరిధిలోని గ్రామాలలో మద్యం బెల్టు షాపుల ద్వారా అధిక ధరలకు రాత్రి పగలు తేడా లేకుండా ఏరులై పారుతున్నాయని మండల ప్రజలు,మహిళలు పలు మార్లు తెలిపిన అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

నాట్యం..నటరాజ స్వరూపం

-ఆకట్టుకున్న చిన్నారుల నృత్యప్రదర్శన

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వర్ణముఖినది ఒడ్డున ఏర్పాటు చేసిన ధూర్జటి కళా ప్రాంగణంలో పట్టణానికి చెందిన శ్రీ శివజ్ఞ శివానీ నాట్యాలయం ఆధ్వర్యంలో నాట్య గురువు ఆధ్వర్యంలో భరతనాట్య ప్రదర్శన చిన్నారులచే అద్భుతంగా జరిగింది. చిన్నారులు ఎంతో చక్కగా అందరినీ ఆకర్షిస్తూ యోగేశ్వరి, భావజ్ఞ శివాజీ, శివజ్ఞ కిరణ్మయి, చెంచితశ్రీ, శర్వాణి, మోక్షిత, అనన్య, మోక్షద, ఈక్షిత్, జ్ఞానసాయిశ్రీ, అక్షయచరిత, ఓదన సార, రూప చందన, కృతి, సరయు, ఈషితశ్రీ, శివమోశ్రిత, శివమోన్విత, ఫర్ణికాసాయి, వైష్ణవి, వర్షిత, ఇష్టితలు జయ.. జయ..స్వామిన్, మూషిక వాహన, మహాదేవ శంభో, ఆనంద తాండవం, చక్కనితల్లికి, అయిగిరి నందిని మరియు తిల్లానా పాటలకు చక్కగా నృత్యప్రదర్శన చేశారు. వీరికి దేవస్థానం తరపున ధూర్జటి కళాప్రాంగణం ఇన్‌ఛార్జి దుర్గాప్రసాద్ చిన్నారులకు ప్రశంసాపత్రాలు, అందించి తీర్థప్రసాదాలు అందించారు.

నేడు ఉదయం రథోత్సవం-రాత్రి తెప్పోత్సవం

ప్రభాతవార్త-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం రథోత్సవం నిర్వహించుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఉదయం 11 గంటలకు రథోత్సవం ప్రారభించాలని నిర్ణయించారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా నిర్వహించే అతి ముఖ్యమైన ఉత్సవాల్లో రథోత్సవం పట్టణంలోని నాలుగు మాడావీధులో సాగుతుంది. లక్షలాది మంది భక్తులు హాజరయ్యే ఈ ఉత్సవానికి ఆలయాధికారులు ఏర్పాట్లు 15రోజులుగా చేపట్టా రు. హర హర మహాదేవ శంభోశంకరా అంటూ భక్తులు ఆనందోత్సాహాలతో రథాన్ని లాగటం ఆనవాయితి. శివరాత్రి పర్వదినాన రాత్రంతా జాగరణ చేసే భక్తులు ఉదయం భక్తిశ్రద్ధలతో ముక్కంటీశుని రథోత్సవంలో పాల్గొంటారు.ఈ ఉత్సవానికి లక్షలాదిమంది హాజరౌతారు.

రాత్రి తెప్పోత్సవం:

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి నారదపుష్కరిణి అనే బాబూఅగ్రహారం కోనేరులో అత్యంత వైభవంగా నిర్వహించే ఉత్సవంలో తెప్పోత్సవం ఒకటి. ఈ ఉత్సవాన్ని తిలకించుటకు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తరలి వస్తారు. ఇందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.కోనేరుచుట్టూ విద్యుత్ దీపాలతో ముస్తాబు చేస్తున్నారు.

హర హర మహాదేవ శంభో శంకరా!

-శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో శివనామస్మరణ-అలరించిన నాట్యబృందాలు

(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త)



శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు వాయు లింగే శ్వరునికి బుధ వారం మహాశివరాత్రి పర్వదినాన లక్షలాది మంది భక్తులు దర్శిం చుకున్నారు. వేకువ జాము 2 గంటల నుంచే ఆలయంలో భక్తుల సందడి చోటు చేసుకుంది. ఆలయంలో వేకువ జామున ఇఓ డి.బాపిరెడ్డి గోపూజలను నిర్వహించి సర్వదర్శ నాలకు అనుమతించారు. గతానుభవాలతో ఈ ఏడాది క్యూలైన్లను సంస్కరించి, గేట్లు తగ్గించారు. క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రూపకల్పన చేసారు.

శాసనసభ్యుని పర్యవేక్షణ:

మహాశివరాత్రి పర్వదినాన స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఆయన అనుచరులు, శివసేవా కమిటి సాదాసీదాగా ఓ సామాన్య భక్తునివలె దర్శించు కున్నారు. తరువాత భక్తులతో శాసనసభ్యుడు సుదీర్‌రెడ్డి మమేకమై ఏర్పాట్లు, దర్శనం, ప్రసాదాలకు సంబంధించి సమీక్షించారు. చక్కటి క్యూలైన్లు మహా లఘుదర్శనంతో భక్తులు తరించారు. అయితే నెల రోజులుగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఇఓ డి.బాపిరెడ్డి ద్వారా ఎంతో పకడ్బందిగా ప్రణాళికలు రూపొందించారు. కానీ ఆచణలో కొన్ని సమస్యలు ఎదుర్కొక తప్పలేదు. వేరు వేరు టిక్కెట్లు కోసం వేర్వేరుగా దారులు ఏర్పాటు చేసినా భక్తులకు అవకాశం అవగాహన లేకుండా దక్షిణ గోపురం నుంచే ప్రవేశించుటకు ప్రయత్నించటం ఇబ్బంది కల్గించింది. ఆలయంలో పూల ముస్తా బులు భక్తులు ఎంతో ఆకట్టుకున్నాయి. గతంలో మహాశివరాత్రి సందర్భంగా కొందరు గేట్ల వద్ద తమ ప్రతాపం చూపేవారు.ఈఏడాది ఈసాంప్రదాయానికి ఎంఎల్ఏ,ఇఓ ఫుల్‌స్టాఫ్ పెట్టడంతో సామాన్యభక్తులు కూడా సుదర్శనం చేసుకున్నామని అభిప్రాయపడ్డారు. అంతేకాక వివిపిలకోసం దక్షిణామూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గేటుతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం స్థానిక భక్తులు దర్శనంచేసుకోగా మధ్యాహ్నం నుంచి చుట్టపక్కల గ్రామాలకు చెందిన వారు తమిళనాడు, కర్నాటక, కేరళల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. సామాన్య భక్తులకు చక్కటి దర్శనం, అధికారులు సిబ్బందికి మంచిపేరు వచ్చింది.

సూళ్లూరుపేటలో భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలో మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని అన్ని శివాలయాల్లో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, అలంకారాలు చేశారు. వేకువ జాము నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున దేవస్థానాలకు తరలివెళ్లారు. పట్టణంలోని శ్రీనాగేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక అలంకారంతో పాటు అభిషేకాలు నిర్వహించారు. దీంతో పాటు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముప్పాళ్ల శ్రీహరిరెడ్డి దగ్గరుండి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డు మాజీ సభ్యులు వేనాటి రామచంద్రారెడ్డి దేవస్థానానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని ఉభయకర్తగా అందజేశారు. మధ్యాహ్నం సనిశెట్టి కుటుంబీకులచే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుతోట రమేష్, చెంగాళమ్మ ఆలయ ట్రస్టుబోర్డు మాజీ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి, నాగేశ్వర స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే శ్రీ అభయ శంకర ఆలయంలో స్వామివారికి 1080 రుద్రాక్షలతో ప్రత్యేక అలంకారం చేశారు. స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. రాత్రి లింగోద్భవ అభిషేకాన్ని చేపట్టారు. ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మన్నారు పోలూరులోని శ్రీసంతానేశ్వరస్వామి దేవస్థానంలో సైకతలింగాన్ని ఏర్పాటు చేసి పూజలు చేశారు. మండలంలోని వివిధ శైవక్షేత్రాల్లో పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు పూజలు నిర్వహించారు.

వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

వెంకటగిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే సాయి కృష్ణ యాచేంద్ర పూజలు నిర్వహించారు. కాశిపేటలోని అన్నపూర్ణ దేవి సమేత కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంగారు నందీశ్వరునిని శివరాత్రి సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించారు. పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి వెండి కవచంతో శివుని అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

వాడవాడల మహా శివరాత్రి వేడుకలు

వాకాడు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : వాకాడు మండలంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుధవారం మండలంలోని జువ్వినట్టు, వాకాడు తిరుమూరు, పట్రాంగం, వాలమేడు, తూపిలి, దుగరాజ పట్నం, నెల్లిపూడి, వాకాడు తదితర గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు విశేషపూజలతో పాటు, స్వామివారికి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. పంట్రంగం గ్రామంలోని వెలసి ఉన్న కామాక్షి దేవి సమేత పాండురంగ స్వామి దేవాలయంలోని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా జువ్వినట్టు శివాలయంలోని సురేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పురుషోత్తంరెడ్డి చంద్రారెడ్డి పర్యవేక్షణలో ఘనంగా శివరాత్రి వేడుకలు నిర్వహించారు.

ఈ వేడుకలలో తెలుగుదేశం పార్టీ నాయకులు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, దువ్వూరు అజిత్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి, చంద్రారెడ్డి, చంద్రభూషణ్‌రెడ్డి, నూతన పాటి వెంకటరమణయ్య, అన్నమేటి బాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శైవక్షేత్రాల్లో పోటెత్తిన భక్తులు

తడ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తడ మండలంలోని పలు శివాలయాలకు బుధవారం భక్తులు పోటెత్తారు. తెల్లవారు జాము నుంచే అభిషేకాల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని ప్రతి శివాలయం లోనూ అలంకరణలు, ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చారిత్రక ప్రసిద్ధి చెందిన వాటంబేడు శ్రీప్రసన్న విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఉదయం రుద్రాభిషేకం మొదలైంది. అనంతరం క్షీరాభిషేకం, మధ్యాహ్నం అష్టోత్తర సహనామ పూజ, మంత్ర పుష్పం కార్యక్రమాలు జరిపారు. సాయంత్రం సర్వదర్శనం అనంతరం వాటంబేడు బృందం వారిచే కోలాటం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. జాతీయ రహదారి పక్కన ఉన్న తడ మండలం బోడిలింగాలపాడులోని భువనేశ్వరీ సమేత భువనేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలకు సమీప గ్రామాల ప్రజలు కూడా పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, అమ్మణ్ణికి అలంకరణలు, ఇతర పరివార దేవతలకు పూజలు జరిపారు. బోడిలింగాలపాడు చిన్న గ్రామం అయినప్పటికీ జనం ఎక్కువ సంఖ్యలో రావడంతో పలు అంగళ్లు వెలిశాయి. మండల పరిధిలోని చినమాంబట్టు గంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరాలయంలో బుధవారం పెద్దసంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఇక్కడ తిరుపతి టిటిడి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని అండగుండల మార్గంలో పాటిమిట్ట వద్ద ఉన్న నాగలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఉదయం ప్రత్యేక పూజలు మొదలయ్యాయి. వేనాడు దీవిలోని శ్రీశృంగీశ్వర ఆలయ ంలో మహాశివరాత్రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకే చోట పరమేశ్వరుడు శృంగీశ్వరుని పేరుతో, మహావిష్ణువు శ్రీరంగపెరుమాళ్ పేరుతో ఈ ఆలయంలో కొలువుతీరడంతో దీనికి ప్రాధాన్యత ఏర్పడింది. వేనాడుదీవితో పాటు సమీపంలోని పులికాట్ దీవుల నుంచి భక్తులు విరివిగా తరలివచ్చారు.

గూడలి కొండపై... మహాశివరాత్రి వేడుకలు

కోట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : కోట మండలం గూడలి కొండపై మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామున బిందె తీర్థంతో వర్ధని భీమేశ్వరస్వామికి తొలిపూజ నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. కొక్కుపాడు పంచాయతీలో శ్రీకామాక్షి సమేత శ్రీమహాలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అల్లంపాడు, కొత్తపట్నం శివాలయాల్లో రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

బాలాయపల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : మండలంలోని సుబ్రహ్మణ్యం గ్రామంలో వెలసిన శ్రీశ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలోని సిద్దేశ్వర స్వామికి విశేష పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా జరిగాయి. జయంపు గ్రామంలోని శివాలయంలో ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయాన్ని పరిమళ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

నియోజకవర్గ మసీదుల కమిటీ ఎన్నిక

గూడూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: గూడూరు నియోజకవర్గంలోని వాకాడు జామియా మసీదు నందు గూడూరు నియోజకవర్గంలోని పలు మసీదుల అధ్యక్షులు సమావేశమై నియోజకవర్గ మసీదుల కమిటీ అధ్యక్షుడు (ముత్తవలి)గా గూడూరు పట్టణానికి చెందిన ఎండి అబ్దుల్ రహీమ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మసీదుల కమిటీ సభ్యులు, పెద్దలు నూతనంగా ముత్తవలిగా ఎన్నికైన అబ్దుల్ రహీంను ఇతర కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్‌గా కోట పట్టణానికి చెందిన మస్తాన్ భాష, జనరల్ సెక్రెటరీగా గూడూరుకు చెందిన జిలాని భాష, సెక్రటరీగా వాకాడుకు చెందిన అమీర్ భాష, జాయింట్ సెక్రటరీగా ఉడతవారిపాలెంకు చెందిన అమీరుద్దీన్, ట్రెజరర్‌గా సాయిబులపాలెంకు చెందిన జమీర్ భాయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీశ్రీశ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి

చిల్లకూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: చిల్లకూరు మండలం చేడిమాల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీశ్రీశ్రీ నాగలింగేశ్వర స్వామివారి దేవస్థానం లో బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమ ఉభయ దాతలుగా రాజనేని పిచ్చయ్య నాయుడు, లీలమ్మ, శ్రీనివాసులు నాయుడు,శిరీష, రామయ్య నాయుడు సుధారాణి దంపతులు వ్యవహరించారు. అదేవిధంగా తమ్మిన పట్నం లింగవరం, వరగలి, చింతవరం, భోద నం చిల్లకూరు, తూర్పు కనుపూరు కాకువారి పాలెం గ్రామాల్లో ఏర్పాటు అయి ఉన్నా శివాలయాల్లో కూడా శివనామస్మరణతో మారు మోగిపోయింది.

పేటలో ఘనంగా శివరాత్రి వేడుకలు

నాయుడుపేట,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: నాయుడుపేట పట్టణం, మండలంలోని పలుగ్రామాల్లో ఉన్న శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలను ఆలయ నిర్వహకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. శివాలయాల్లో తెల్లవారుజాము నుండి మహాశివునికి పాలు,పెరుగు,పంచామృతాలతో ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు శివ శివ,హర హర అంటూ మహాశివుని నామస్మరణ చేశారు. నాయుడుపేటలో శివాలయాలు భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. శివాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఆలయ నిర్వహాకులు ముందస్తూ చర్యలు చేపట్టారు. అనంతరం శివాలయాల్లో విధిగా అన్నదాన కార్యాక్రమాలు నిర్వహించారు.

రోడ్డు వేసిన ఘనత ఎమ్మెల్యేదే

వెంకటగిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: మండలంలోని మొగళ్ళకుంట గ్రామం వద్ద ఉన్న శివాలయానికి సిమెంట్ రోడ్డు వేసిన ఘనత ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకే దక్కిందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పప్పు చంద్రమోళిరెడ్డి తెలిపారు. ఎన్నికల ముందు శివలింగం ప్రతిష్టించిన గుడి వరకు రోడ్డు వేయించాలని గ్రామస్తులు కోరడంతో అప్పట్లో ఎమ్మెల్యే హామీ ఇచ్చారని. గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు సిమెంట్ రోడ్డు వేయించి హామీని ఎమ్మెల్యే నెరవేర్చినట్లు తెలిపారు. శివాలయం దగ్గర పూజలు నిర్వహించి ప్రసాదాన్ని ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తికొండ బాబు నాయుడు, నక్కల వెంకటేశ్వర్లు, శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఆర్ఎం

గూడూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్‌ను విజయవాడ రైల్వే డిఆర్ఎం నరేంద్ర పాటిల్ తనిఖీ చేశారు. ప్రయాణికుల వసతులు ఆఫీసు కార్యాలయ భవనాలను పరిశీలించారు. విజయవాడ డివిజన్ రైల్వే డిఆర్ఎం నరేంద్ర పాటిల్ గుంటూరు రైల్వే స్టేషన్ తనిఖీ చేశారు. సిగ్నలింగ్ వ్యవస్థ ప్లాట్ ఫాంలు ప్రయాణికుల వసతులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని ప్రయాణికులకు అవసరమైన వసతులపై ప్రతిపాదనలు పంపించాలని రైల్వే సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట స్టేషన్ సూపర్డెంట్ వెంకటేశ్వరరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నంది వాహనంపై ఆదిదంపతులు

చంద్రగిరి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త: ముక్కోటి అగస్త్యేశ్వర స్వామివారి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలలో బుధవారం రాత్రి ఆదిదంపతులు శ్రీఅగస్త్యేశ్వర స్వామి వారు ఆనందవల్లీ అమ్మవారు తమకు అత్యంత ప్రీతిపాత్రమైన నంది వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. తొండవాడ గ్రామంలోని స్వర్ణముఖీ నదీతీరాన వెలసియున్న శ్రీ ఆనందవల్లీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి వైభవంగా నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శానంబట్లకు చెందిన స్వామివారి భక్తులు తూకివాకం ప్రభాకర్‌రెడ్డి, తూకివాకం శాంతమ్మ, తూకివాకం చంద్రారెడ్డి, తూకివాకం ఈశ్వరమ్మ భక్తులకు అన్నదానం చేశారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'భక్తకన్నప్ప' ఈవెంట్

-శివయ్య ఆశీస్సుల కోసమే: మోహన్‌బాబు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరస్వామి స్థల పురాణంలో అత్యంత ప్రధానమైన అంశం భక్తకన్నప్ప వృత్తాంతం.ఈ ఇతివృత్తాంతో ఎ.వి.ఏ ఎంటర్ ట్రైన్‌మెంట్ పతాకంపై మంచు మోహన్‌బాబు నిర్మాతగా 'భక్తకన్నప్ప' సినీమాను తన తనయుడు మంచు విష్ణు కథనాయకుడుగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా నిర్మాణం దాదాపు పూర్తి అయ్యింది. ఈ సినిమాఈ వెంట్‌ను మొదట శ్రీకాళహస్తిలోని స్కిట్ కళాశాలలో ఏర్పాటు చేయాలని భావించారు. రూ.150 కోట్ల బడ్జెట్‌తో